క్లుప్తంగా

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

గోదావరిఖనిటౌన్: రోడ్డు భద్రతా మాసోత్స వాల సందర్భంగా శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వ ర్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అవ గాహన కల్పించారు. అలాగే టాటా ఏఐసీ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఏజెంట్లు స్థానిక అడ్డగుంటలోని ఆర్యవైశ్య భవన్ నుంచి ప్రధాన చౌరస్తా వరకు ఇన్సూరెన్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్, ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న బీజేపీ శ్రేణులు

జూలపల్లి: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతీ నిరుపేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్య క్షుడు కొప్పుల మహేశ్ డిమాండ్ చేశారు. మం డల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. బీజేపీ నాయకులతో కలిసి తహసీల్దారు జక్కని స్వర్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమ లు చేయడం లేదని ఆరోపించారు. సం తోష్‌రెడ్డి, జ్యోతిబసు, అశోక్, రవీందర్‌గౌడ్, బొజ్జ సంపత్, పెద్దోల్ల ఐలయ్య, నాడెం రాజయ్య, ఆంజనేయులు, గుమ్మడి శంక రయ్య, సాగర్, రమేశ్, తీగల అశోక్, శ్రీకాంత్ ఉన్నారు.

రాజ్యాంగంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సత్యప్రకాశ్

మంథని: మంథనిలోని గిరిజన బాలికల వెల్ఫేర్ కళాశాలలో భారత రాజ్యాంగం, గణతం త్ర దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీజేపీ పట్టణ విభాగం ఆధ్వర్యం లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. పట్టణశాఖ అధ్య క్షుడు సబ్బని సంతోష్, నాయకులు కొండపాక సత్యప్రకాశ్, బోగోజు శ్రీనివాస్, సత్యనారాయ ణ, కొండేల మారుతి ఉన్నారు.

లాంగ్‌మార్చ్‌కు సిద్ధం కండి

మంథని: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వ హించే లక్షడప్పుల లాంగ్ మార్చ్‌కు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంథని సామ్యూల్, జిల్లా అధ్యక్షుడు మంథని చందు కోరారు. మంథనిలో ఫ్రెండ్స్ క్లబ్‌లో ఏబీసీడీ వర్గీకరణకు బీసీ, ఓసీ మైనార్టీల సం ఘీభావ రౌండ్ టేబుల్ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఆయా కుల సంఘాల నాయ కులు మూల పురుశోత్తంరెడ్డి, బి.రాజయ్య, కొండపాక సత్యప్రకాశ్, బోగోజు శ్రీనివాస్, సబ్బని సంతోష్, సామల అశోక్, కావేటి సమ్మయ్య, మేదరబోయిన కిషన్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



బహుమతి ప్రదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రామగిరి: స్వామి వివేకానంద జయంతిని పుర స్కరించుకుని నిర్వహించిన చిత్రలేఖనం పోటీ ల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు. కల్వచర్ల కృష్ణవేణి పాఠశాల లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వ హించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు ముల్కూరి శ్రీనివాస్, గంట వెంకటరమ ణారెడ్డి, మేకల శరణ్య, పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

రామగిరి: విద్యారత్న అవార్డు అందుకున్న రాం నగర్‌కు చెందిన కళాధర్‌రెడ్డిని శనివారం కల్వ చర్ల కృష్ణవేణి పాఠశాలలో లయన్స్ క్లబ్ సభ్యు లు శనివారం సన్మానించారు. కృష్ణవేణి పాఠ శాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు రం జిత్, అనిల్, లయన్స్ క్లబ్ సభ్యులు ముల్కూరి శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, మేకల శరణ్య, మారుతి పాల్గొన్నారు.

విలీనం.. అభివృద్ధికి ఆమడ దూరం

- ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ గ్రామంలో సౌకర్యాల లేమి
- అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం
- మరోసారి కార్పొరేషన్‌లో విలీనానికి ఏర్పాట్లు..
- పట్టించుకోని స్పెషలాఫీసర్



ఎల్కలపల్లిగేట్ గ్రామంలో డ్రైనేజీ లేకపోవడంతో పందుల స్వైరవిహారం

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కల పల్లిగేట్ గ్రామ పంచాయతీలో సౌకర్యాలు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ అస్తవ్యస్తంగా, మంచినీటి పైప్‌లైన్ సక్రమంగా లేక పోవడంతో తిప్పలు పడుతున్నారు. గతంలో రెండు వార్డులను రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేశారు. తర్వాత వార్డులను గ్రామ పంచాయతీలో విలీనం చేశారు. దీంతో వారి సమస్యలు తీవ్రమ య్యాయి. 2022 ఫిబ్రవరిలో ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి గేట్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ నూతన గ్రామపంచాయతీ, రామగుండం కుందనపల్లి, రామగిరి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో 8ఏళ్లుగా రాజకీయ చదరంగంలో గ్రామంలో అభి వృద్ధి కుంటుపడిందని గ్రామస్తులు వాపోతున్నారు.

గ్రామంలో అనేక సమస్యలు..

ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ గ్రామంలో ఎక్కడ చూసి నా చెత్త కుప్పలు దర్శనమిస్తాయి. డ్రైనేజీలు లేకపో వడం, మురుగు నీరు రోడ్డుపై చేరి దోమలు, ఈగ లకు ఆవాసాలుగా మారాయి. గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో ఎక్క డి చెత్త అక్కడే నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది.

కార్పొరేషన్‌లో విలీనంతో ఇబ్బంది..

ఉమ్మడి ఎల్కలపల్లిలోని 9,10 వార్డులను 2018లో రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్‌లో విలీనం చేశారు. అనంతరం 2019లో జరిగిన సర్పంచ్, ఎం పీటీసీ ఎన్నికలకు దూరమయ్యారు. కార్పొరేషన్‌లో విలీనాన్ని రద్దు చేసి వార్డులుగానే కొనసాగించారు. దీంతో అసలు సమస్య ఎదురైంది. ఎల్కలపల్లిలోని గుంటూరుపల్లిని కొత్తగా గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిన రెండు పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించారు. కార్పొరేషన్ ఎన్నికల అనంతరం 9, 10 వార్డులను స్పెషల్ ఆఫీసర్ పాలనలో కేటాయి స్తూ 2022లో నూతన పంచాయతీగా ఏర్పాటు చేశారు. కొంతకాలంగా స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఉన్న ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ గ్రామపంచాయతీతో పాటు మరో రెండు గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ రామగుండం కార్పొరేషన్‌ను 60 డివిజన్లకు పెంచే యోజనలో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

గ్రామ పంచాయతీగానే కొనసాగించాలి



పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ గ్రామాన్ని పంచాయతీగానే కొనసాగించాలి. గతం లో కార్పొరేషన్‌లో విలీనం చేయడంతో ఎనిమిది సంవత్సరాలుగా ప్రత్యేక అధికారి పాలనలో నిధు లు లేక అభివృద్ధికి నోచుకోలేదు. నేడు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ మా గ్రామాన్ని కార్పొరేషన్‌లో విలీనం చేసేందుకు ఏర్పాటు చేస్తే మాకు పన్నుల భారం తో పాటు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది.

– భానుచందర్, ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్

అభివృద్ధికి నోచుకోలేదు



ఉమ్మడి ఎల్కలపల్లి గ్రామంలోని 9, 10 వార్డులను కార్పొరే షన్‌లో విలీనం చేసిన తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికలకు ముందు వార్డులుగానే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. 2022 ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. అయితే పంచాయతీకి నిధులు కేటాయించకపోవడంతో అభి వృద్ధి కుంటుపడింది. గ్రామ పంచాయతీ విలీనం ఉపసంహరించుకోవాలి.

– రవి, ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి గేట్

నేరాల నియంత్రణకు కార్డెన్‌సెర్చ్



యైటింక్లయిన్‌కాలనీ: మాట్లాడుతున్న సీఐ ప్రసాద్‌రావు



కమాన్‌పూర్: గుండారంలో కార్డెన్‌సెర్చ్

యైటింక్లయిన్‌కాలనీ: నేరాలను నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్.ప్రసాద్‌రావు అన్నారు. గోదావ రిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి వెంకట్రావుప ల్లి కేకేనగర్ గ్రామంలో సీఐ వారి సిబ్బందితో కలిసి శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 30మంది పోలీసులతో ఇళ్లల్లో సోదాలు చేశారు. ఎలాంటి పత్రాలు లేని 40 బైకులను స్వాధీనం చేసుకు న్నారు. అనంతరం సీఐ సైబర్ నేరాల బారిన పడ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవ గాహన కల్పించారు. ఎవరైనా అపరిచితులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అం దించాలని సూచించారు. రెండో సీఐ లింగమూర్తి, కమాన్‌పూర్ ఎస్సైలు ప్రసాద్, రవళి, ఏఎస్సై ఖలీల్, హెడ్ కానిస్టేబుల్స్ కృష్ణారెడ్డి, సంతోష్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుండారంలో..

కమాన్‌పూర్: మండలంలోని గుండారంలో కమాన్ పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు ఇంటింటా సోదాలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమా నికి గోదావరిఖని టూటౌన్ సీఐ నక్కప్రసాద్ హాజరై మాట్లాడారు. ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లకు వాహ నాలు ఇచ్చి ఇబ్బందులు పడొద్దని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామా ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు, ఎస్సైలు రవళి, రామలక్ష్మి, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• వానరానికి అంత్యక్రియలు

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాలలో శనివారం ప్రమాదవశాత్తు మృతి చెందిన వానరానికి అంత్య క్రియలు నిర్వహించారు. స్థానికులు పురం రమణ, ఆగండ్ల శంకర్, వైద్య శివకృష్ణ వానరానికి అంత్యక్రి యలు నిర్వహించారు.

• విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో చేపట్టనున్న లక్షడప్పుల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు దుర్గాప్రసాద్ కోరారు. కాలనీ, పోతనకాలనీ ఏరియాల్లోని అంబేడ్కర్ విగ్ర హాల వద్ద శనివారం డప్పులతో ప్రచారం నిర్వహిం చారు. నాయకులు చంద్రమౌళి, శంకర్, సారయ్య, నర్సింహారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

• నేడు నూతన పథకాలు ప్రారంభం

పాలకుర్తి: జనవరి 26ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న 4 ప్రభుత్వ పథకాల ప్రారంభ కార్యక్రమాన్ని పాలకు ర్తి మండలంలో రామారావుపల్లిలో ఆదివారం నిర్వ హించనున్నట్లు ఎంపీడీవో పూర్ణచందర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం లో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

• నూతన విద్యుత్ లైన్ ప్రారంభం

పాలకుర్తి: మండలంలోని కన్నాల గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేం దుకు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్‌లైన్‌ను శనివారం సంబంధితశాఖ అధికారులు ప్రారంభిం చారు. గతంలో సబ్‌స్టేషన్‌కు రామగుండం 132కెవీ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేది. దీంతో ఈలైన్ గుండా ఏదైనా సమస్య ఏర్పడితే సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్ప డేది. రాఘవాపూర్ సబ్‌స్టేషన్‌ను రూ.5లక్షల వ్యయంతో నూతనంగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ఎస్‌ఈ ఆపరేషన్ మాధవరావు, మంథని డీఈ ప్రభాకర్, రామగుండం ఏడీఈ రమేశ్, బసంత్‌నగర్ ఏఈ మానాల ప్రసాద్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

• వేజ్‌బోర్డు ఉద్యోగుల పెన్షన్ సమస్య పరిష్కరించాలి

గోదావరిఖని: సింగరేణిలో 11వ వేజ్‌బోర్డు రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన సవరించిన పెన్షన్, పెరిగిన ఏరియర్స్ చెల్లించాలని ఏఐటీయూసీ కేం ద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి కోరారు. గోదావ రిఖని సీఎంపీఎఫ్ కమిషనర్ పచౌరీతో శనివారం ఆయన ఫోన్‌లో మాట్లాడారు. వితంతు పెన్షన్ పొం దేందుకు పెండింగ్‌లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు వెంటనే ఇవ్వాలన్నారు. దీనిపై సీఎంపీఎఫ్ కమిషనర్ పాజిటివ్‌గా స్పందించినట్లు తెలిపారు.

• కల్వచర్లలో శతాధిక వృద్ధుడు మృతి

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెం దిన శతాధిక వృద్ధుడు యనమనగాండ్ల(మేదరి) రాములు(106) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. కల్వచర్ల గ్రామానికి చెందిన రాములు గ్రామంలో కులవృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. రాములు భార్య రాజనర్సు నాలుగేళ్ల క్రితం మృతి చెందింది.

• పుట్టపాకలో ట్రాక్టర్ చోరీ

మంథని: మండలంలోని పుట్టపాకలో మిట్ట రాజశే ఖర్‌కు చెందిన ట్రాక్టర్ చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 20న రాజశేఖర్ వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటి సమీపం లోని కొట్టంలో నిలిపాడు. ఆ తర్వాత 23న వెళ్లి చూడగా కనిపించలేదని, చుట్టుపక్కల వెతికినా కనిపించలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

• విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ గ్రామానికి చెందిన జక్కుల సాయి శనివారం పశువుల మేత నిమిత్తం పెద్దంపేట నుం చి ఓ రైతు వద్ద వరి గడ్డి కట్టలు కొనుగోలు చేసి వ్యాన్‌లో తరలిస్తున్నాడు. పెద్దంపేట దాటిన తర్వాత రోడ్డుపై కింది నుంచి వేలాడుతున్న విద్యుత్ తీగలు గడ్డి కుప్పలకు తగలడంతో ఒక్కసా రిగా మంటలు చెలరేగి గడ్డి దగ్ధమైంది. సుమారు రూ.20వేల నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు.

• పీఆర్‌పీ వెంటనే చెల్లించాలి

గోదావరిఖని: సింగరేణి అధికారులకు రావాల్సిన పీఆర్‌పీ వెంటనే చెల్లించాలని అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు కోరారు. కొత్త గూడెంలో డైరెక్టర్(పా) వెంకటేశ్వర్‌రెడ్డితో శనివారం సమావేశమయ్యారు. పీఆర్‌పీ చెల్లింపు లకు సంబంధించి సాంకేతిక అనుమతి తీసు కోవాలన్నారు. జీఎం నికోలస్, అధికారుల సంఘం నాయకులు శ్రీనివాస్, రాజీవ్, రాజగోపాల్, నరేశ్, రాజగోపాల్, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డి వర్ధంతి



నివాళి అర్పిస్తున్న పుట్ట మధు

మంథని: రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి వర్ధం తి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నివాళి అర్పించారు. బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, ఎక్కేటి అనంతరెడ్డి, తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్ ఉన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

జూలపల్లి: ప్రభుత్వం రైతులకు అందించనున్న రైతు భరోసా పొందేందుకు నూతనంగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసు కోవాలని మండల వ్యవసాయాధికారి ప్రత్యూష సూచించారు. జనవరి 1, 2025లోపు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు డిజిటల్ సంతకం అయిన పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు, బ్యాంకు అకౌంట్, ఆధార్ జిరాక్సులను సంబంధిత క్లస్టర్ ఏఈవోకు సమర్పించాలన్నారు. బ్యాంకు అకౌంట్ మార్పిడి చేసుకునే రైతులు సంబంధిత వివరాలు అందించాలన్నారు.


దళిత మహిళా గ్రూపులకు అందని బ్యాంకు రుణాలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో దళిత మహిళలు ఏర్పాటు చేసుకున్న మల్లీశ్వరి మహిళా గ్రూప్‌నకు బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడం లేదని ఆ గ్రూప్ సభ్యులు శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఓదెల మం డలం కొలనూరు దక్కన్ గ్రామీణ బ్యాంకులో తామంతా నెలనెలా క్రమం తప్పకుండా పొదుపు డబ్బులు జమచేసుకుంటున్నామని మహిళా సభ్యు లు పేర్కొన్నారు. కలెక్టర్ చొరవతీసుకుని తమకు రుణాలు ఇప్పించాలని విన్నించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మారం: మండలంలోని మల్లాపూర్ రైతు వేదికలో శనివారం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందు లో 150 మందికి కంటి సమస్యలు ఉన్న రోగులను హైదరాబాద్ నానాక్‌రాంగూడలోని శంకర్ ఐవిజన్ సెంటర్‌కు పంపించి ఉచిత చికిత్స చేయించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేశ్‌బాబు తెలిపారు. ఆలయ ఫౌండేషన్ అడిష నల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్‌కుమార్, డిప్యూటీ సీఈవో కీర్తి నాగార్జున, ఆసుపత్రి ఇన్‌చార్జి పరికిపం డ్ల రామ్, ధర్మారం ఇన్‌చార్జి శ్రీనివాస్, బీజేపీ మం డల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

ఇటుకబట్టీల్లోని పిల్లలకు చదువు చెప్పించాలి



పిల్లలతో ఎంఈవో రాజయ్య

సుల్తానాబాద్‌రూరల్: ఇటుక బట్టీల్లో పనిచే స్తున్న కార్మికుల పిల్ల లకు బట్టి యజమాను లు వర్క్ సైట్ పాఠశా లలను ఏర్పాటు చేసి చదువు చెప్పించాలని ఎంఈవో రాజయ్య అన్నారు. మండలంలోని సుద్దాలలో ఎంబీసీ, ఎల్బీసీ ఇటుక బట్టీలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా దాదాపు 20మంది బడీడు పిల్లలను గుర్తించినట్లు ఎంఈవో తెలిపారు. వీరిని ఇటుక బట్టీల్లో పాఠశాలను ఏర్పాటు చేయడం లేదా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించాలని యజమానులకు సూచించారు. సీఆర్‌పీలు సదానందం, రామచంద్రం ఉన్నారు.

సింగరేణి వార్తలు

ఆర్జీ–1, 2 ఉత్తమ ఉద్యోగులు వీరే

గోదావరిఖని: విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబర్చిన ఉత్తమ ఉద్యోగులను ఆర్జీ–2 యాజమా న్యం సన్మానించనుంది. యైటింక్లయిన్‌కాలనీ అబ్దు ల్‌కలాం స్టేడియంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవంలో వీరిని జీఎం బండి వెంకటయ్య చేతుల మీదుగా సన్మానించనున్నారు. ఏరియాలోని ఓసీపీ–3లో అసిస్టెంట్ ఫైన్‌మెన్ ఎం.ఉదయభాస్క రరావ్, ఈపీ ఆపరేటర్ తుంగపిండి లింగయ్య, వకీ ల్‌పల్లిగని ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్ చిన్నకుర్తి ముత్తయ్య, అదేగనికి చెందిన సర్ఫేస్ మైనర్ ఆపరే టర్ షేక్ అబ్దుల్‌నదీమ్, సీహెచ్‌పీ జనరల్ మజ్దూర్ బాదె సదన్‌కుమార్‌ను ఉత్తమ ఉద్యోగులుగా ఎం పిక చేశారు.

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1లో ఉత్తమ ఉద్యోగుల పేర్లను యాజమా న్యం శనివారం ప్రకటించింది. ఏరియాలోని జీడీకే –1, 3వ గనికి చెందిన సపోర్టు మెన్‌గన్నర్ల చం ద్రయ్య, అదే గనికి చెందిన బొమ్మక జగదీశ్, జీడీకే –2, 2ఏ గనికి చెందిన ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరే టర్ మాటూరి యాదయ్య, జీడీకే-2, 2ఏ గనికి చెం దిన ఫిట్టర్ యాకుబ్‌పాషా, జీడీకే–11గని జంబో డ్రిల్ ఆపరేటర్ లక్కం రాజు, అదేగనికి చెందిన ఫిట్టర్ బండారి శ్రీనివాస్, జీడీకే–5 ఓసీపీ కార్మికుడు కల్లెబోయిన శ్రీనివాస్, అదేగనికి చెం దిన జనరల్ మజ్దూర్ నల్లి రాజేశం ఎంపిక చేశారు. వీరిని స్థానిక జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో జీఎం లలిత్‌కు మార్ సన్మానిస్తారు.

మానసిక ఉల్లాసం కోసమే క్రీడల నిర్వహణ



బహుమతి ప్రదానం చేస్తున్న జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు

రామగిరి: ఉద్యోగులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కోసమే సింగరేణి సంస్థ క్రీడలను నిర్వహిస్తోందని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని సెంటినరికాలనీ సీఈఆర్ క్లబ్‌లో శనివారం వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024–25 క్రీడా వార్షికోత్సవం నిర్వహించారు. జీఎంలు ముఖ్య అతిథులుగా హాజరై వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు ప్రదనం చేశారు. అనంతరం జీఎంలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్ర మంలో భాగంగా ఏటా ఉద్యోగులకు ఆటల పోటీల తో పాటు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘాల ప్రతినిధులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, సీ.హెచ్.వెంకటరమణ, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం విజయవంతం చేయండి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవం విజయ వంతం చేయాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు కోరారు. మండంలోని సెంటినరీకాలనీ రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో ఆదివారం నిర్వ హించనున్న గణతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం జీఎం పరిశీలించారు. వేడుక లకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వేడుకల్లో సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, ఫారెస్ట్ అధికారి కల్యాణ్, అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.



మంథని: ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



ధర్మారం: ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు, యువత



కాల్వశ్రీరాంపూర్: సీనియర్ సిటిజన్లకు సన్మానం



ఎలిగేడులో సీనియర్ సిటిజన్లకు సన్మానం



ఓదెల: సీనియర్ సిటిజన్లకు సన్మానం



రామగుండం: అంతర్గాంలో ప్రతిజ్ఞ

జాతీయ ఓటరు దినోత్సవం

మంథని/కమాన్‌పూర్/ముత్తారం/రామగుండం/ కాల్వశ్రీరాంపూర్/ఓదెల/ఎలిగేడు/ధర్మారం: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు వినియోగిం చుకోవాలని అధికారులు అవగాహన కల్పించారు. ప్రజలు, విద్యార్థులతో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం

రామగిరి: ప్రజాస్వామ్యంగా సభలకు అనుమతి అడిగితే నిరాకరిస్తూ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ ఆరోపించారు. మండ లంలోని సెంటినరికాలనీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. గతంలో కవితక్క సభకు రామగిరి పోలీసు లు అనుమతి నిరాకరించారని, రాజ్యాంగ స్థూప ఆవిష్కరణ సభకు కాటారం పోలీసులు అనుమతి నిరాకరించారన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేస్తే కాంగ్రెస్ నాయకులు తమ పదవులు ఎక్కడ కోల్పోతారేమోనని ఆం దోళన చెందుతున్నారన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, నాయ కులు మ్యాదరబోయిన కుమార్‌యాదవ్, కాపుర వేన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, వేగోలపు మల్లయ్య, దామోర శ్రీనివాస్, దాసరి మల్లేశ్, గండి శ్రీనివాస్, సాకేత్, మాక్బాల్ పాల్గొన్నారు.

లద్నాపూర్ గ్రామస్తులకు ఉపాధి కల్పించండి

రామగిరి: సింగరేణి భూనిర్వాసిత గ్రామమైన లద్నాపూర్ గ్రామస్తులకు ఉపాధి కల్పన, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని శనివారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావును గ్రామస్తులు కోరారు. జీఎం కార్యాలయంలో ఆయనను కలిసి వినతిప త్రం అందజేశారు. భూనిర్వాసిత గ్రామమైన లద్నా పూర్ గ్రామస్తులకు సింగరేణి సంస్థ వివిధ డిపార్ట్ మెంట్‌లలో మొదటి ప్రాధాన్యం కల్పించి ఉపాధి కల్పించాలని విన్నవించారు.